విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు : కొడాలి

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలో విశిష్టత కలిగిన శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ దేవరకొండ నాగన్న ధర్మసత్రం నూతన కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమాలు మంగళవారం ఘనంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలల్లో ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం శ్రీ దేవరకొండ నాగన్న ధర్మసత్రంల అభివృద్ధికి జగన్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, పట్టణ ప్రముఖులు సన్మానించారు. వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళి, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, నాయకులు పాలేటి చంటి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పోషకపదార్థాలు తీసుకోవాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- గర్భిణిలు, బాలింతలు పోషక విలువలున్న పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని బంటుమిల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్నా పోషణ పక్షోత్సవాల కార్యక్రమంలో బాగంగా మంగళవారం మండల పరిదిలోని ములపర్రు ,రామన్నమోడీ గ్రామాలలో ఉన్న అంగన్వాడి కేంద్రలలో గర్భిణిలు ,బాలింతలకు పోషక విలువలపై రేవు నాగలక్ష్మి అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ గర్భిణిలకు, బాలింతలకు, చిన్నారులకు, ఆరోగ్యవంతమైన జీవితాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ధ్వారా పౌష్టికాహార పదార్థాలను ఉచితంగా అందజేస్తుందన్నారు .ఎక్కువగా ఆకుకూరలు ,చిరుధాన్యాలలో పోషక పదార్థాలు వుంటాయని ,వాటిని సేవించడంవల్ల పిల్లలు అరోగ్యవంతంగా ఉంటారన్నారు .అనంతరం అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులతో పాటలు ,కథలు చెప్పించి సంతోషం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ కె ఉమదేవి ,అంగన్వాడి కేంద్రాల పరిదిలోని గర్భిణిలు ,బాలింతలు ,మహిళలు ,చిన్నరులు పాల్గొన్నారు .....

పోలీస్స్టేషన్‌కు 'పది' పరీక్ష ప్రశ్నాపత్రాలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 18వ తేదీ నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాల సెట్లు మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ లకు చేరాయి. దీనిలో భాగంగానే మొవ్వ మండలంలోని కూచిపూడి, పెదసనగల్లు, మొవ్వ-ఏ, మొవ్వ-బి,కోసూరు, కాజ కేంద్రాలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు సెట్-1 ను కూచిపూడి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు. అలాగే మండలంలోని నిడుమోలు పరీక్ష కేంద్రానికి సంబంధించిన పరీక్ష పత్రాలు గూడూరు పోలీస్.స్టేషన్లో భద్రపరిచారు. వీటిని పరీక్షా కేంద్రాల నిర్వాహకులు తీసుకొని పోలీసుల సమక్షంలో పెట్టెలలోభద్రపరిచారు.

ప్రజా సమస్యలకు ప్రాధాన్యత

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాల్లో అధికారులను జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక ఆదేశించారు. ప్రజా సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జగనన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయో, లేదో ఆయా శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ చాంబర్‌లో మంగళవారం స్థాయి సంఘ సమావేశాలు ఉప్పాల హారిక అధ్యక్షతన నిర్వహించారు.

ముఖ్యంగా వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని హారిక నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు స్వచ్ఛమైన పరిశుభ్రమైన నీరు అందేలాగా చర్యలు రాబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షలలో ఉమ్మడి జిల్లాలను అగ్రభాగాన నిలపాలని డీఈఓలకు సూచించారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. వేసవికాలంలో అతిసారం వ్యాధి ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లుతూ పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అతి త్వరలో ఎన్నికల కోడ్ రానున్నందున కేటాయించిన పనులు రెండు మూడు రోజుల్లో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ స్థాయీ సంఘ సమావేశాల్లో వైస్ చైర్మన్లు గరికపాటి శ్రీదేవి,గుడిమళ్ల కృష్ణంరాజు, జెడ్పీ సీఈఓ వి.జ్యోతిబసు,జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, జడ్పిటిసిలు, ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యాంత్రీకరణతో వ్యవసాయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : యాంత్రీకరణతో దివిసీమ వ్యాప్తంగా వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శివరాత్రి ఈ నెల 8 వ తేదిన జరిగిన అనంతరం దివిసీమలో యంత్రాలపై మినపకాయ మాసూల్ పనులు వేగవంతంగా రైతాంగం నిర్వహిస్తున్నారు. కూలీల కొరత ఎక్కువగా ఉండటంతో ముదిరిన ఎండలకు ఒక్కసారిగా అపర సాగు మొత్తం కాయతీతలకు రావడంతో గంటకు 2200 రూపాయలు హెచ్చించి రైతులు యాంత్రీకరణతోనే వ్యవసాయ పనులు చేపడుతున్నారు. ఇదే విధంగా మినుప కాయ మాసూరు కూలీల ద్వారా చేయాలంటే నాలుగు రోజుల సమయంలో కాయ తీయడం, గుట్టలు చేయడం, మాసూరు చేయడం వంటి పనులకు 6 వేల రూపాయల వరకు హెచ్చించాల్సి ఉండేది.

విజయలక్ష్మికి మహాకవిత్రి పురస్కారం

విశాలాంధ్ర-గుడివాడ : తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో మంగళవారం షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఘనంగా నారాయణం విజయలక్ష్మికి మహాకవిత్రి మొల్లహో 700వ జయంతి వేడుకలను, పురస్కారా క్యారక్రమన్ని సమితి సమన్వయకర్త డిఆర్‌బి ప్రసాద్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2టౌన్ సిఐ దుర్గారావు పాల్గొని మాట్లాడుతూ భారత ఇతిహాస చరిత్రలో రామాయణం ప్రత్యేకతలు సంతరించుకుందన్నారు. క్రీస్తు శకం 15వ శతాబ్దంలో మల్ల రచించిన రామాయణం ఆమె పేరుతోనే మల్ల రామాయణంగా ఈనాటికీ విరాజిల్లుతుందన్నారు అనతరం ప్రముఖ ఆధ్యాత్మిక రచనా శిరోమణి నారాయణ విజయలక్ష్మికి మల్ల సాహితీ పురస్కారం 20204ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడిపర్తి సునీత, నారాయణం శ్రీనివాసమూర్తి, జెవి కుమారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని పార్టీ, ప్రభుత్వ, పాలనా విధానాలపై పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మండలంలో సుడిగాలి పర్యటన మంగళవారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొదటగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన పెదపారుపూడి చెరువుగట్టు సెంటర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి కేకులు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. రెండవదిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో వైయస్సార్ చేయూత చెక్కును అర్హులైన అక్క చెల్లెమ్మలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో చెక్కును పంపిణీ చేశారు. మూడవదిగా మోపర్రు గ్రామ పరిపాలనకు సంబంధించిన రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం రూ 45 లక్షల తో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో డి సీతామహాలక్ష్మి, తహసీల్దార్ కె వి మాధవరావు, గ్రామ ప్రముఖులు సీతమ్మ రాజు రామారావు (రాము), వైసీపీ నాయకులు కొండపల్లి చిన్న ఉమాశంకర్ రెడ్డి, జూపల్లి శేఖర్ బాబు, సర్పంచ్ జూపల్లి కమల కుమారి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట నిఘా...

విశాలాంధ్ర-పెడన : ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. పట్టణంలో మార్కెట్ యార్డులోని ఈవీఎం స్ట్రాంగ్ రూములను మంగళవారం కలెక్టర్ పి రాజబాబు, ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఎన్నికలలో పెడన నియోజకవర్గంకు సంబంధించి ఏవైతే ఈవీఎం స్ట్రాంగ్ రూములును ఏర్పాటు చేశారో.. ఆ స్ట్రాంగ్ రూములను మళ్లీ పరిశీలించారు. ఈవీఎంలు సెక్యూరిటీ పరంగా, ఈ గోడౌన్ సరిపోతుందని, కొన్ని మార్పులు చేయాలని ఎస్పి సూచించారు. ఇక్కడ భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు చాలా సున్నితమైన విషయం కాబట్టి స్థానిక అధికారులు కూడా ఎన్నికల విషయంలో, స్ట్రాంగ్ రూమ్ ఈవీయంలు విషయంలో అప్రమత్తత వహించి ముందుకెళ్లాలని అధికారులకు తెలిపారు. ఎటువంటి అజాగ్రత్త వహించినా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. పెడన నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటరమణ, పెడన తహసీల్దార్ ఆర్. రాంబాబు, పెడన ఎస్.ఐ టీ. సూర్య శ్రీనివాస్, ఆర్ఐ మణికుమార్ సర్వేయర్లు, 9వ సచివాలయ వీఆర్వో ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం పని చేసే జగన్ : సింహాద్రి

విశాలాంధ్ర-చల్లపల్లి : పేదల కోసం పనిచేసే వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మంగళవారం చల్లపల్లిలో వైయస్సార్ చేయూత సభ జరిగింది. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు చెక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వైద్య రంగాల్లో పాతుకుపోయిన కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా టీడీపీ పెత్తందారుగా వ్యవహరిస్తోందన్నారు. నిరుపేదల కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఎన్ని శక్తులు కలిసిన జగన్ మోహన రెడ్డి గెలుపును ఆపలేరని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపే పేద ప్రజల గెలుపన్నారు. కార్యక్రమంలో వైసీపీ రైతు విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ కడవకొల్లు నరసింహారావు, నియోజకవర్గ యువనాయకుడు సింహాద్రి వికాస్ , వైసీపీ మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నాని), సర్పంచులు వల్లూరు ఉమా, మాతంగి రమ్య, వైసీపీ మండల మహిళా కన్వీనర్ బొందలపాటి లక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల జగదీష్, పీఏసీఎస్ చైర్మన్ అరజా శివశంకర్, ఏపీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ దిల్ షాద్ నజరానా, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ డైరెక్టర్ మెరుగు ఝాన్సీలక్ష్మి, అవనిగడ్డ ఏఎంసీ చైర్మన్ కేవీవీ వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు

విశాలాంధ్ర-ఘంటసాల : పార్టీలను చూసి కాకుండా కుల మత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసి మీకు. మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఘంటసాల మండల స్థాయి వైఎస్సార్ చేయూత చెక్కు పంపిణీ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ అక్క చెల్లెమ్మల సంక్షేమమే లక్ష్యంగా కుల మత పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల్లోని పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల అభివృద్ధి కోసం నవరత్నాలతో మేలు చేస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వాదించాలన్నారు. అమ్మఒడి, నాడు-నేడు, విద్యాకానుక, ఇంగ్లీషు మీడియం. ప్రవేశపెట్టి ప్రభుత్వ బడుల్లో కార్పోరేట్ స్థాయి విద్యనందించడమే కాక ఉన్నత విద్యకు తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలన్నారు. వైఎస్సార్ చేయూత, ఆసరా, వడ్డీ లేని రుణాలు, ఇతర పథకాల ద్వారా అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక, సామాజిక చైతన్యం కల్పించడం, ఆరోగ్య సురక్ష, 108, 104, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్న జగనన్నను ఎవరూ పార్టీగా చూడకుండా మీకు మేలు జరిగితే ఓటు వేయండి అని ధైర్యంగా చెపుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్నను ఆశీర్వాదించడంతో పాటు మీ పవిత్రమైన ఓటు హక్కును ఫ్యాన్ గుర్తు పై వేసి సీఎంగా జగనన్నను, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చంద్రశేఖర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేత సింహాద్రి వికాస్, వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్రబాబు, మాడెం నాగరాజు, దివి ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, అవనిగడ్డ జడ్పీటీసీ లక్ష్మీ నారాయణ. సర్పంచులు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - మాదలవారిగూడెం

ఆర్.ఓ.సి.నెం.14/2024 టెండరు ప్రకటన తేది : 7-03-2024

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం **మాదలవారిగూడెం** గ్రామ పంచాయతీ **2024-2025** సంవత్సరమునకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా టెండర్లను **ది.21-03-2024వ తేదీ అనగా గురువారం ఉదయం 10.30గం.ల నుండి మధ్యాహ్నం 12.00గం.ల వరకు సూరంపల్లి** గ్రామ పంచాయతీ కార్యాలయము నందు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. అదేరోజు **మధ్యాహ్నం 01.00గం.లకు** టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

వ.సం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు (ఒక్కరికి)	రిమార్కులు
1.	స్వీపర్స్-3	2024-2025సం॥	200/-	కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై పని చేయుటకు
2.	ట్యాంక్ ఆపరేటర్స్-2	2024-2025సం॥	200/-	
3.	ఎలక్ట్రీషియన్-1	2024-2025సం॥	200/-	
4.	నీటి సరఫరా సామాగ్రి	2024-2025సం॥	1000/-	టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు రూ.500/-లు చెల్లించి తీసుకొనవలెను
5.	ప్రజా ఆరోగ్యం సామాగ్రి	2024-2025సం॥	1000/-	
6.	విద్యుత్ విడి భాగములు	2024-2025సం॥	1000/-	
7.	డబ్బా పంపు విడి భాగమలు	2024-2025సం॥	1000/-	
8.	స్టేషనరి	2024-2025సం॥	1000/-	

గమనిక : 1. టెండరులో పాల్గొనే వారికి పని గురించి గతములో అనుభవము కలిగి ఉండవలెను. **2.** గ్రామ పంచాయతీ నగదు నిల్వను బట్టి రోజువారి వేతనములు చెల్లించబడును. **3.** జి.ఎస్.టి. మరియు ఐ.టి. సర్టిఫికెట్లు టెండర్లు దాఖలు చేయువారు విధిగా ఇవ్వవలసియున్నది. **4.** పాత టెండరుదారులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించిన తదుపరి మాత్రమే కొత్తవారికి పేమెంట్ చేయబడును.

కె. సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, మాదలవారిగూడెం

మైనార్టీల సంక్షేమానికి చేసింది శూన్యం : ఇబ్రహీం

విశాలాంధ్ర-గుడివాడ : నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కొడాలి నాని ముస్లీం మైనార్టీల సంక్షేమానికి గాని అభివృద్ధికి కనీసం 10లక్షలు కూడ ఖర్చు చేయాని వ్యక్తి కొడాలి నాని అలాంటి నాయకుడిని కొంత మంది బాచ్చా వైసిపి నేతలు దేవుడిగా పొల్చడం చూస్తుంటే భాదగా ఉందని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఇబ్బహీం అన్నారు. మంగళవారం స్థానిక నైజం పేటలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ 2023, అక్టోబర్ 8వ తేదిన షాదీఖానా విషయమై నేను అబూలు ఏమి మాట్లాడం జరిగిందో వివరించారు. టిడిపి హయంలోనే ముస్లీం మైనార్టీలకు అభివృద్ధి కోసం అంజమన్ తీసుకు వచ్చింది ఎవరు, గుల్భార్ మసీద్ అభివృద్ధికి రూ 10లక్షలు, వక్స్ బోర్డు నుండి 75లక్షలు తీసుకు వచ్చింది టిడిపి కాదాన్నారు. వీటిలో ఏదైన అవీనితి జరిగితే వ్యక్సబోర్డు చర్యలు తీసుకుంటుందన్నారు. మీరు చేస్తున ప్రతి అవినీతి నా దగ్గర అదారలతో ఉన్నాయిన్నారు. టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము మసీదుల అభివృద్ధికి, పేద ముస్లీంలకు, గత ఏడాది, ఈ ఏడాది రంజాన్ తోఫా అందిచడం లేదన్నారు. 4సార్లు గెలిచిన కొడాలి నాని ముస్లీం కోసం పట్టుమని 10లక్షలు పనులు చేయాలేదన్నారు. తనపై ఎవరైన విమర్శలు చేయలంటే అదారలు చూపించి చేయాలని హితవు పలికారు.

పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మంగళవారం ఆ కళాశాల బయాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ కే వసుధ రచించిన పుస్తకాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి ఆవిష్కరించారు. "ఏ టెక్స్ట్ బుక్ ఆఫ్ సెల్ బయాలజీ అండ్.జెనిటిక్స్"రచించి ప్రచురించిన పుస్తకం సంబంధిత విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు రచయిత డాక్టర్ కే వసుధ, గ్రంథాలయ అధికారి డాక్టర్ కే శ్రీకాంత్, వైస్ ప్రిన్సిపాల్ కె ఆర్ మంజుల, నాక్. కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్ వి కె కృష్ణారావు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణమోహన్ లతోపాటు వివిధ శాఖల అధ్యాపకులు పాల్గొన్నారు

ఆరోగ్య ప్రగతి పత్రాల పంపిణీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: విద్యార్థులు ఆరోగ్య ప్రగతి పత్రాలను భద్రపరచుకోవాలని ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు దాని ద్వారా డాక్టర్ మందులు వాడతారని ప్రధానోపాధ్యాయులు మున్నంగి శ్రీధర్ అన్నారు. మంగళవారం యు.పి.పాఠశాల, పెనుమత్స లో విద్యార్థులకు ఆరోగ్య ప్రగతి పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా విద్యార్థులు ఆరోగ్య స్థితిని ఎ.ఎన్.ఎం. లు పరిశీలించి ప్రగతి పత్రాలలో నమోదు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తారని,ఈ ప్రక్రియ ప్రతి పాఠశాలలో జరుగుతుందని శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం.లు ఆశా వర్కర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనకోసం మనం ట్రస్ట్ కు విరాళాలు

విశాలాంధ్ర-చల్లపల్లి : గ్రామాన్ని స్వచ్ఛ సుందర చల్లపల్లి గా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో సాగుతున్న స్వచ ఉద్యమానికి దాతలు తమ వంతు సహకారాన్ని అందించారు దాతలు. మండల పరిధిలోని పాగోలు గ్రామానికి చెందిన కంఠంనేని రామబ్రహ్మం తన 73 వ జన్మదినం సందర్భంగా "మనకోసం మనం" ట్రస్టుకు రూ. 55 వేలు, చందమామ అపార్ట్మెంట్స్ కు చెందిన యడ్ల వెంకట శ్రీకాంత్ రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో కంఠంనేని శేషగిరి రావు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - సూరంపల్లి

ఆర్.ఓ.సి.నెం.13/2024 టెండరు ప్రకటన తేది : 7-03-2024

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం **సూరంపల్లి** గ్రామ పంచాయతీ **2024-2025** సంవత్సరమునకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా టెండర్లను **ది.21-03-2024వ తేదీ అనగా గురువారం ఉదయం 10.30గం.ల నుండి మధ్యాహ్నం 12.00గం.ల వరకు సూరంపల్లి** గ్రామ పంచాయతీ కార్యాలయము నందు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. అదేరోజు **మధ్యాహ్నం 01.00గం.లకు** టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

వ.సం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు (ఒక్కరికి)	రిమార్కులు
1.	స్వీపర్స్-16	2024-2025సం॥	200/-	కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై పని చేయుటకు
2.	ట్యాంక్ ఆపరేటర్స్-3	2024-2025సం॥	200/-	
3.	ఎలక్ట్రీషియన్-2	2024-2025సం॥	200/-	
4.	నీటి సరఫరా సామాగ్రి	2024-2025సం॥	3000/-	టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు రూ.500/-లు చెల్లించి తీసుకొనవలెను
5.	ప్రజా ఆరోగ్యం సామాగ్రి	2024-2025సం॥	3000/-	
6.	విద్యుత్ విడి భాగములు	2024-2025సం॥	3000/-	
7.	డబ్బా పంపు విడి భాగమలు	2024-2025సం॥	3000/-	
8.	స్టేషనరి	2024-2025సం॥	2000/-	
9.	స్ట్రీట్‌లైట్ కంట్రోలర్	2024-2025సం॥	500/-	

గమనిక : 1. టెండరులో పాల్గొనే వారికి పని గురించి గతములో అనుభవము కలిగి ఉండవలెను. **2.** గ్రామ పంచాయతీ నగదు నిల్వను బట్టి రోజువారి వేతనములు చెల్లించబడును. **3.** జి.ఎస్.టి. మరియు ఐ.టి. సర్టిఫికెట్లు టెండర్లు దాఖలు చేయువారు విధిగా ఇవ్వవలసియున్నది. **4.** పాత టెండరుదారులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించిన తదుపరి మాత్రమే కొత్తవారికి పేమెంట్ చేయబడును.

కె. సురేష్‌బాబు,
పంచాయతీ కార్యదర్శి, సూరంపల్లి

ఫారం G
ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానము
మిత్ర యార్న్స్ ప్రైవేట్ లిమిటెడ్
తెలంగాణ రాష్ట్రం, సిరిసిల్లలో ఆపరేటింగ్ చేస్తున్నది.
(ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)

వ.సం.	సంబంధిత వివరములు	
1.	కార్పొరేట్ డెటార్ పేరు, PAN & CIN / LLP నెం.	మిత్ర యార్న్స్ ప్రైవేట్ లిమిటెడ్ U17303TG2017PTC117255
2.	రిజిస్టర్డ్ ఆఫీస్ యొక్క చిరునామా	హెచ్.నెం.19-8, ఫ్లాట్ నెం.41/ఎ, చందులాల్‌బౌలి, శిల్ప్ విలేజ్, తిరుమలగిరి, సికింద్రాబాద్-500009.
3.	URL యొక్క వెబ్‌సైట్	లేదు
4.	స్థిర ఆస్తుల మెజారిటీ ఉన్న స్థలం యొక్క వివరాలు	సిరిసిల్ల, తెలంగాణ రాష్ట్రం.
5.	ప్రధాన ఉత్పత్తులు / సేవల యొక్క వ్యవస్థాపించిన సామర్థ్యం	6X240 రోటోర్స్
6.	గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించబడిన ప్రధాన ఉత్పత్తులు / సేవల పరిమాణం మరియు విలువ	1440
7.	ఉద్యోగులు / వర్క్‌మెన్ యొక్క సంఖ్య	ప్రస్తుతానికి ఉద్యోగులు లేరు
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూల్లతో) సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితాలు URLలో అందుబాటులో ఉన్నాయి	ip.mithrayarns@gmail.com కు మెయిల్ చేయడం ద్వారా వివరాలను పొందవచ్చు.
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2)(h) క్రింద దరఖాస్తుదారుల తీర్మానము కొరకు అర్హత	ip.mithrayarns@gmail.com కు మెయిల్ చేయడం ద్వారా వివరాలను పొందవచ్చు.
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు ఆఖరి తేది	28 మార్చి 2024
11.	తాత్కాలిక తీర్మాన దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేది	07 ఏప్రియల్ 2024
12.	తాత్కాలిక జాబితాకు అభ్యంతరములు దాఖలు చేయుటకు ఆఖరి తేది	12 ఏప్రియల్ 2024
13.	తాత్కాలిక తీర్మాన దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	23 ఏప్రియల్ 2024
14.	తాత్కాలిక తీర్మాన దరఖాస్తుదారులకు తీర్మాన ప్రణాళిక కొరకు వినతి మరియు ఇవాల్యుయేషన్ మ్యాట్రిక్స్, ఇన్ఫర్మేషన్ మెమొరాండమ్ జారీ తేది	23 ఏప్రియల్ 2024
15.	తీర్మాన ప్రణాళిక యొక్క దాఖలుకు ఆఖరి తేది	23 మే 2024
16.	ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించడానికి ఇమెయిల్ ఐడిని ప్రాసెస్ చేయండి	ip.mithrayarns@gmail.com

తేది: 13-03-2024
ప్రదేశం: హైదరాబాద్

అక్బర్ ఖాన్
IBBI/IPA-001/IP-P00855/2017-2018/11576
F26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ, అబిడ్స్, హైదరాబాద్
(మిత్ర యార్న్స్ ప్రైవేట్ లిమిటెడ్) కొరకు

హైస్కూలుకు రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన(జగనన్న గోరుముద్ద) పథకం నిర్వహణకు ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు మండవ లక్ష్మీ నీలవేణి మంగళవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబ్బినేని సాంబశివరావుకు.రు. 50 వేలు నగదును అందజేశారు. ఆమె తన తండ్రి, ఆ పాఠశాల తొలి బ్యాచ్ విద్యార్థి, విశ్రాంత ఇంజనీరు మండవ వెంకటరత్నం గౌరవార్థం ఆ సొమ్మును విరాళంగా అందజేశారు. ఆమెను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయినితోపాటు ఉపాధ్యాయ, విద్యార్థి కుటుంబం, జగనన్న గోరుముద్ద ఏజెన్సీ నిర్వాహకులు అభినందించారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాగి రమేష్

విశాలాంధ్ర-పెడన : కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాగి రమేష్ నియమితులయ్యారు. పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు వింతా సంజీవరెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. పెడన పట్టణానికి చెందిన రమేష్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా నేపథ్యంలో మంగళవారం నాడు రమేష్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు నియోజకవర్గ ఇన్చార్జి లింగాల సుధాకరరావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా.సిహెచ్ వి అప్పారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకురాతి జనార్ధన రావు శాలువా కప్పి పూలదండలతో రమేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవం దిశగా నడిపించేందుకు తామందరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి సభ్యులు కూడా పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి : కుమార్ రాజా

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్రం అభివృద్ధి బాటలో అడుగులు వేయాలంటే తెలుగుదేశం పార్టీ రావాల్సిందేనంటూ ప్రజలు హోరెత్తిస్తున్నారని మొవ్వ మండలం నిడుమోలులో పామర్రు టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఆయన సమక్షంలో నిడుమోలలో 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని ధ్వజమెత్తారు . జగన్ మోహన్ రెడ్డి గెలుపు కోసం భుజాలు కాయలు కాసేలా జెండా మోశాం. కానీ, అధికారంలోకి వచ్చిన రోజు నుండి దోచుకోవడం, దాచుకోవడం తప్ప రాష్ట్రం కోసం చేసిందేమీ లేదనిఒక్కటంటే ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయలేదని. గ్రామాల్లోని ప్రజలు తాగునీటి కోసం అల్లాడే పరిస్థితికి తీసుకొచ్చారని వారంతా ఆందోళన చేశారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలుపుకోసం పని చేశామనినేటి నుండి జగన్ మోహన్ రెడ్డి అరాచకాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని టీడీపీ లో చేరిన వారు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ ఉమ్మడి కృష్ణజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి,కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, గ్రామ అధ్యక్షులు జొన్నలగడ్డ రవి, గ్రామ కార్యదర్శి గొంతుపులి రాము పాల్గొన్నారు.

మతాల మధ్య చిచ్చుపెట్టే బీజేపీని ఓడించండి

విశాలాంధ్ర-విజయవాడ: మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టం ద్వారా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయంగా లబ్ది పొందాలని ప్రయత్నించే బీజేపీని ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. సీఏఏ అమలు కోసం కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ సీపీఐ, సీపీఎం విజయవాడ నగర సమితిల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక లెనిన్ సెంటర్‌లో మంగళవారం ఈ జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని ప్రజలు ఎదురు చూస్తున్న తరుణంలో సీఏఏ ను అమలు చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వటం దుర్మార్గం అన్నారు. మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని మతాల మధ్య చీలిక తీసుకు రావటం ద్వారా మెజార్టీ హిందువుల ఓట్లు పొందటం కోసం కుట్ర చేస్తున్న బీజేపీ విధానాన్ని తీవ్రంగా ఖండించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్.బాబూరావు మాట్లాడుతూ సీఏఏ సమస్య కేవలం ముస్లింల సమస్య మాత్రమే కాదని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సి సమస్యగా పేర్కొన్నారు. పౌరసత్వం ఇచ్చేందుకు మైనార్టీలపై వివక్ష చూపటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, కేవీ భాస్కరరావు, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, అప్పురబోతు రాము, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు డి.రమణబాబు, సంగుల పేరయ్య, తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, కంచర్ల నాగేశ్వరరావు, దుగ్గిరాల సీతారావమ్మ, నాయకులు కేఆర్.ఆంజనేయులు, తమ్మిన దుర్గ, ఎస్‌కే.నజీర్, సీపీఎం నాయకులు బి.రమణరావు, సత్యబాబు, కాజ సరోజ తదితరులు పాల్గొన్నారు.

18న ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల సీపీఐ బాధ్యుల సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ: ఈ నెల 18వ తేదిన ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల సీపీఐ బాధ్యుల సమావేశం విజయవాడ నగరం గట్టువెనుక విద్యాధరపురం ఎస్ కన్వెషన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, కృష్ణాజిల్లా కార్యదర్శి టి.తాతయ్య మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శులు, మండల కమిటీల కార్యదర్శులు, డివిజన్‌ల కార్యదర్శుల సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, అక్కినేని వనజ, కేవీవీ ప్రసాద్ తదితర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశానికి రెండు జిల్లాల పార్టీల బాధ్యులు బాధ్యత వహించి జయప్రదం చేయాలని కోరారు.

ఇఫ్తార్ : బుధవారం సా॥ 6:22
సహరి : గురువారం ఉ॥ 4:59

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు

విశాలాంధ్ర-నందిగామ/ వత్సవాయి: బీజేపీకి వ్యతిరేకంగానే పోరాటం చేస్తాం... అడ్డగోలు అక్రమ ఇసుక దందాను ఆపేవారు లేరనుకున్నారా... నీటి ఎద్దడికి కారణం మీరు కాదా అంటూ సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగామలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట నందిగామ నియోజకవర్గాల్లో విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తూ.. ఇష్టం వచ్చినట్లుగా తవ్వకాలు చేస్తున్నారని, దీంతో భూగర్భ జలాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని అన్నారు. జగ్గయ్యపేట, నందిగామలో టిడ్కో గృహప్రవేశాలు చేయిస్తాం... ప్రజలే మా దేవుళ్ళు అంటూ మైకులు పట్టుకొని జనాలను ఉద్ధరించడానికే మేము పుట్టాం అనే విధంగా భజనలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే నేటి వరకు కూడా గృహప్రవేశాలు చేయించకుండా ఎప్పుడు చూసినా గృహాలను పరిశీలిస్తున్నాం... పనులను వేగవంతం చేస్తున్నాం... పట్టాలు మంజూరు చేస్తున్నాం అని చెప్పడం తప్ప నేటి వరకు గృహప్రవేశాలు జరిగిన దాఖలాలు ఎక్కడా కనిపించలేదని అన్నారు. గృహాలు మంజూరు కాలేదు గృహప్రవేశాలు జరగలేదు కానీ, మీరు లబ్ధిపొందారు మీరే లబ్దిదారులంటూ... వారి వద్ద నుండి ఖాతాలలో నుండి డబ్బులను బ్యాంకు వారు తీసుకోవడం ప్రపంచంలో ఎక్కడా కనిపించని విడ్డూరం అని దోనేపూడి ఎద్దేవా చేశారు. అధికార మరియు ప్రతిపక్ష పార్టీలు నరేంద్ర మోదీని భజన చేసే కార్యక్రమంలోని నిమగ్నమయ్యారని ప్రజల వైపు ప్రజల కోసం ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలతో కలిసి ప్రజా సమస్యలపై పోరాడేందుకు సిద్ధమవుతుందని తెలిపారు. నందిగామ, జగ్గయ్యపేటలోని టిడ్కో ఇళ్లను సీపీఐ ఆధ్వర్యంలో పరిశీలించిన విషయం ప్రజలకు తెలుసని, మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్న ప్రజా ప్రతినిధులకు సీపీఐ తరఫున హెచ్చరిస్తున్నామని అన్నారు. గృహప్రవేశాలు మీరు చేయించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో చొరవ తీసుకుని గృహప్రవేశాలు చేసే వరకు విశ్రమించబోమని, అధికార ప్రతినిధులకు ఆయన హెచ్చరించారు. సొంత నిధులతో అది చేసాం ఇది చేసాం అని ప్రగల్బాలు పలికే నాయకులారా ఎక్కడ కూలి పనులు చేసి సంపాదించారో చెప్పే ధైర్యం మీకుందా అని సూటిగా ప్రశ్నించారు? ఎప్పటికైనా లబ్ధిదారులకు టిడ్కో గృహాలను ఇవ్వకపోతే ఉధృతస్థాయిలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్, రైతు సంఘం జిల్లా నాయకులు, నందిగామ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చుండూరి సుబ్బారావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, వత్సవాయి కార్యదర్శి షేక్ జానీ, నందిగామ మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు సీపీఐ శ్రేణులు పాల్గొన్నారు.

కుసుమరాజు ప్రకాష్ రావు మృతి పార్టీకి తీరనిలోటు : అక్కినేని వనజ

విశాలాంధ్ర, వత్సవాయి/ పెనుగంచి ప్రోలు: అనారోగ్యంతో మృతి చెందిన కుసుమ రాజు ప్రకాష్‌రావు(76) మృతి భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిదని సీపీఐ జాతీయ సమితి సభ్యురాలు అక్కినేని వనజ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రకాష్ రావు కుటుంబానికి సీపీఐ వెన్నుదన్నుగా నిలబడుతుందని ప్రకాష్‌రావు పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు.

జోహార్ కుసుమరాజు ప్రకాష్‌రావు : శివాజీ

విశాలాంధ్ర-వత్సవాయి/ పెనుగంచిప్రోలు: దశాబ్దాల కాలంగా భారత కమ్యూనిస్టు పార్టీలో ఎనలేని సేవలను అందించి తనకంటూ చెరగని ముద్రను సంపాదించుకున్న సీనియర్ కామ్రేడ్ కుసుమరాజు మృతి సిపిఐ శ్రేణులను కలవరపరిచిందని బాధను వ్యక్తం చేశారు పలు హోదాల్లో ఎనలేని సేవలను అందించిన అయన పార్టీ కోసం జీవిత కాలాన్ని అవిశ్రాంతంగా శ్రమించారని కొని ఆడారు. వారి మృతికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రజల ఆదరాభిమానాలే వైసీపీకి కొండంత బలం : మేయర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర ప్రజల ఆదరాభిమానాలే వైసీపీకీ కొండంత భలమని నగర మేయర్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక 46వ డివిజన్ నాగమ్మ సత్రం వద్ద వైసీపీ14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంగళవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసీ వైసీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైసీపీ 14వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ అభ్యున్నతికి ప్రకాష్‌రావు కృషి

విశాలాంధ్ర-వత్సవాయి/ పెనుగంచిప్రోలు : సీపీఐ సీనియర్ కామ్రేడ్ ప్రకాష్ రావు(76) మృతి సీపీఐ శ్రేణులకు అత్యంత బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుసుమరాజు ప్రకాష్‌రావు 1974 సంవత్సరంలో వీర్లపాడు తాలూకా కౌన్సిల్ మెంబర్‌గా మరియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులుగా, విశాలాంధ్ర పత్రిక జర్నలిస్టుగా దశాబ్దాల కాలం పనిచేశారని, జనసేవాదళ్ కర్రసామ్ విభాగంలో కీలకపాత్ర పోషించారని అదేవిధంగా 2019వ సంవత్సరం వరకు క్రియాశీలక కార్యకర్తగా ఎంతో చురుగ్గా పాల్గొని వీటితోపాటు ఆర్ఎంపి వైద్యుడిగా రాణిస్తూనే పార్టీలో కీలకపాత్రను పోషిస్తూ పార్టీ అభ్యున్నతికి తోడ్పడుతూ తనకంటూ చెరగని ముద్రను సంపాదించుకున్నారని, ప్రజా వైద్యుడిగా పేరుఘడించారని అనడంలో ఎటువంటి సందేహం లేదని పేర్కొన్నారు. 2022లో అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ తన కుమార్తె గ్రామమైన కొనకంచి గ్రామంలో తుదిశ్వాసను విడిచారన్నారు. ప్రకాష్‌రావు కుటుంబానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడంలో వెనకాడబోదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నందిగామ నియోజకవర్గ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరి సుబ్బారావు, సీపీఐ నాయకులు వల్లంకొండ బ్రహ్మం, సీనియర్ నాయకులు పొన్నం నరసింహారావు, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, నందిగామ మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, సిపిఎం సీనియర్ నాయకులు వట్టికొండ పార్థసారథి, పద్మాల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మస్యం నారాయణరావు, నందిగామ పట్టణ న్యాయవాది బొందలపాటి రామకృష్ణ, ఏవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు, ప్రకాశరావు సహచరులు చెన్నారావుపాలెం మాజీ సర్పంచ్ అబ్దుల్లా, పెనుగంచిప్రోలు మండల కార్యదర్శి కనకపుడి బాబురావు, చందర్లపాడు మండల కార్యదర్శి, ఖాసిం, సీపీఐ కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్, సీనియర్ నాయకులు వేల్పుల శాంతయ్య, వత్సవాయి కార్యదర్శి షేక్ జానీ. తదితర పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు చేసింది శూన్యం

విశాలాంధ్ర-విజయవాడ: భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేశామని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఇటీవల ఒక పత్రిక సమావేశంలో చెప్పడం హాస్యాస్పదంగా ఉండదని ఎన్టీఆర్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సోనా రాజు తెలిపారు. విజయవాడలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో మంగళవారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, వైస్ ప్రెసిడెంట్ రామారావుతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికుల్లో ఏ ఒక్కరికి సంక్షేమ బోర్డు ద్వారా మేలు జరగలేదన్నారు. బోర్డు కు చైర్మన్ గా కార్మిక శాఖ మంత్రి గుమ్మలూరు జయరాం ఉండి బోర్డు సభ్యులను నియమించుకుని వారికి జీతభత్యాలు కల్పిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేశారని విమర్శించారు. కార్మికులకు మేలు చేయకపోగా పైగా అబద్దాలు చెప్పడం, కార్మికులకు న్యాయం చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. గత నెల 29వ తేదీన రాష్ట్రమంతా ఆందోళన సాగించామని అయినా ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని శంకర గిరి మాన్యాలకు పంపక తప్పదని హెచ్చరించారు. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాలో రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ తో జతకట్టిన పార్టీలన్నింటిని భవన నిర్మాణ కార్మికులు ఓడించాలని తద్వారా మన సంక్షేమ చట్టం 1996లో కాపాడుకోగలమని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ బోర్డును రక్షించుకోవాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, రామారావు , ప్రభుదాసు, సాయి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చేయూత

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు మట్టా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో 25 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొని మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ బూదవాడ గ్రామ నాయకులు మట్టా ప్రతాప్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. హైదరాబాదులో ఉంటూ తన సొంత గ్రామమైన బూదవాడ ప్రజల కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బూదవాడ గ్రామంలో 600 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందివ్వడం శుభపరిణామన్నారు. రెండు రోజుల్లో ఒక పెద్ద కార్యక్రమం ఏర్పాటు చేసి లబ్ధిదారులకు పట్టాలు ఇస్తారని అన్నారు.

మక్కపేట సర్పంచ్‌గా మల్లెల శివ

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలోని మక్కపేట గ్రామంలో వైకాపా నుండి విధులు నిర్వహించిన సర్పంచి రాజీనామాను ఉన్నతాధికారులు ఆమోదించడంతో ఉప సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తున్న తెదేపాకు చెందిన ఉపసర్పంచ్ మల్లెల శివప్రసాద్ మంగళవారం సర్పంచ్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ శ్రేణులు గ్రామ సెక్రెటరీ సంక్రాంతి తదితరులు ఉన్నారు.

జైభీమ్‌రావు భారత్ పార్టీ గుర్తు కోటు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జై భీమ్ రావు భారత్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం కోటు గుర్తు కేటాయించినట్లు జై భీమ్ రావు భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ తెలిపారు.రానున్న ఎన్నికల్లో 175 అసెంబ్లీ,25 ఎంపీ స్థానాల్లో జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు : సామినేని

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులో రూ.కోటితో నిర్మించిన సామినేని ఉదయభాను - విమలభాను ఉద్యానవనం పార్కు 2.83 కోట్లతో ఇంటింటికి పైపులైను, ఓవర్ హెడ్ ట్యాంక్, సంపు నిర్మాణం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సోలార్ విద్యుత్ తో సచివాలయం. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను., వారి సతీమణి సామినేని విమలభాను. పెనుగంచిప్రోలు గ్రామంలో కోటి రూపాయలతో నిర్మించిన ఉద్యానవనం పార్కు 43 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, 32 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాలు, 2.83 కోట్లతో ఇంటింటికి పైప్ లైన్, ఓవర్ హెడ్ ట్యాంక్, సంపు నిర్మాణానికి శంకుస్థాపన, కోటి రూపాయలతో గండి వాగుపై కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన, ఎస్సీ కాలనీ నందు 26 లక్షలతో సిసి రోడ్డు తదితర ప్రారంబోస్తవాలు.శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను. వారి సతీమణి సామినేని విమలభాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి. మార్కాపూడి. గాంధీ. మాజీ ఎంపిపి. గుడపాటి. శ్రీ నివాసరారావు. మైనింగ్ డైరెక్టర్.. బత్తుల. రామారావు. బెజవాడ. శ్రీను. మండల వైసీపీ అధ్యక్షులు కనక పూడి. భాస్కర రావు. స మై ఖ్య అధ్యక్షురాలు. కాకాని. పద్మ.ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్షల విలువైన సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా రీజనల్ ఆఫీస్ విజయవాడ వారి ఆధ్వర్యం లో జరుగుతున్న పవర్ హిం అండ్ ఎంపవర్ హర్ అనే కార్యక్రమం లో భాగంగా స్థానిక వాసవ్య మహిళా మండలి చే నిర్వహించబడే ఓల్డ్ ఏజ్ హెూం కు రెండు లక్షల రూపాయల విలువైన హాస్పిటల్ బెడ్స్, రెఫ్రిజిరేటర్ ఇతర వంట పాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ జోనల్ ఆఫీస్ విజయవాడ జనరల్ మేనేజర్ రవీంద్ర బాబు, డిప్యూటీ జోనల్ హెడ్ శారదా మూర్తి, విజయవాడ రీజనల్ హెడ్ శ్రీధర్, వాసవ్యా మహిళా మండలి ప్రెసిడెంట్ డాక్టర్. బి. కీర్తి, గోశాల గ్రామ సర్పంచ్ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

మీ కుటుంబానికి మంచి జరిగితేనే ఓటేయండి

విశాలాంధ్ర-కంచికచర్ల: బత్తినపాడులో మంగళవారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయం గా పలకరించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ మోహన్ రెడ్డి ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్ప కుండా అమలు చేసి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాలలో స్థానం సంపాదించారన్నారు. ప్రజల సమస్యలు,ఫిర్యాదులు స్థానికంగానే సత్వరంగా పరిష్కరించేందుకే గ్రామ సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రజల వద్దకే పరిపాలన అనే లక్ష్యంతో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అందుబాటులో ఉంచేందుకే గ్రామ సచి వాలయ వ్యవస్థను రూపొందించారని, ఏదైనా సమస్యలు ఉంటే గతంలో సుధూర ప్రాంతాల్లో ఉన్న జిల్లా కేంద్రాలకు -మండల కేంద్రాలకు వెళ్లాల్సిన భారం తగ్గిందన్నారు. నవరత్నాలతో ప్రతి కుటుంబం ప్రభుత్వ పరంగా ఏదో ఒక ఆర్థిక భరోసా పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు రూ.2 లక్షలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశం మేరకు జిల్లాకు చెందిన ఒకరు, నగరానికి చెందిన మరో వ్యక్తికి వైద్య ఖర్చులు, కుటుంబ ఆర్థిక అవసరాలకు రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందజేసినట్లు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. మంగళవారం విజయవాడ కృష్ణలంకలో కృష్ణా రిటైనింగ్ వాల్, రివర్ వ్యూ పార్కు తదితర అభివృద్ధి పనులు ప్రారంభోత్సవారినికి వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని బాధితులు కలిసి తమ సమస్యలు వివరించారు. తక్షణం స్పందించిన కలెక్టర్ ఓ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన 31ఏళ్ల కంబా ఏడుకొండలుకు ఆర్థిక సహాయంగా రెండు లక్షలు, కేన్సర్‌తో బాధపడుతున్న విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఎస్.లక్ష్మీ, శ్రీనివాసరావు దంపతుల ఆరేళ్ల కుమారుడు భానుతేజ కేన్సర్ చికిత్స నిమిత్తం రూ.2లక్షలు చెక్కును కలెక్టర్ అందజేశారు.

'దళితుడా మేలుకో' కరపత్రం విడుదల

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురాం నివాసంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగ సంజయ్ ఆధ్వర్యంలో మంగళవారం దళితుడా మేలుకో అనే పాంప్లెట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెట్టెం శ్రీ రఘురాం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో దళితులపై దాడులు ఎక్కువయ్యాయని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండంగా దళితుల సంక్షేమం కోసం 27 సంక్షేమ పథకాలు రద్దు చేశారని ఆవేదన విమర్శించారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ ఉమామహేశ్వరరావు ఇనుమర్తి రాజు కారుపాటి దేవిడ్ మాతంగి కిరణ్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, తోటరావులపాడు
టెండరు ప్రకటన
తేదీ : 12-3-2024

ఎన్.టి.ఆర్.జిల్లా, చందర్లపాడు మండలం, **తోటరావులపాడు** గ్రామపంచాయతీ పరిధిలో **2024-2025** సంవత్సరమునకు అనగా **ది.01-04-2024** నుండి **ది. 31-03-2025 వరకు** కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు **13-3-2024న 11.00గంటల వరకు** పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 12.00గం.లకు** హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు, షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణ - 04	2024-2025	2000/-
2.	వీధి దీపాల నిర్వహణ - 01	2024-2025	2000/-
3.	తాగునీటి సరఫరా - 01	2024-2025	2000/-

సం/- ఎం. లక్ష్మీ, సర్పంచ్, తోటరావులపాడు
సం/- ఎం.సాయిరామ్, పంచాయతి కార్యదర్శి, తోటరావులపాడు

గ్రామ పంచాయితీ కార్యాలయము, చింతలపాడు
టెండరు ప్రకటన
తేదీ : 12-3-2024

ఎన్.టి.ఆర్.జిల్లా, చందర్లపాడు మండలం, **చింతలపాడు** గ్రామపంచాయతీ పరిధిలో **2024-2025** సంవత్సరమునకు అనగా **ది.01-04-2024** నుండి **ది. 31-03-2025 వరకు** కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు **13-3-2024న 12.30గంటల వరకు** పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 1.30గం.లకు** హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు, షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణ - 04	2024-2025	2000/-
2.	వీధి దీపాల నిర్వహణ - 01	2024-2025	2000/-
3.	తాగునీటి సరఫరా - 01	2024-2025	2000/-

సం/- ఎస్.కె.ఖాసీం, సర్పంచ్, చింతలపాడు
సం/- ఎం. సాయిరామ్, పంచాయతి కార్యదర్శి, చింతలపాడు

గ్రామ పంచాయితీ కార్యాలయము, కొడవడికల్లు
టెండరు ప్రకటన
తేదీ : 12-3-2024

ఎన్.టి.ఆర్.జిల్లా, చందర్లపాడు మండలం, **కొడవటికల్లు** గ్రామపంచాయతీ పరిధిలో **2024-2025** సంవత్సరమునకు అనగా **ది.01-04-2024** నుండి **ది. 31-03-2025 వరకు** కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు **14-3-2024న 3.00గంటల వరకు** పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు **సాయంత్రం 4.00గం.లకు** హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు, షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణ - 04	2024-2025	2000/-
2.	వీధి దీపాల నిర్వహణ - 01	2024-2025	2000/-
3.	తాగునీటి సరఫరా - 01	2024-2025	2000/-

సం/- సి.హెచ్.రవిబాబు, సర్పంచ్, కొడవటికల్లు
సం/- ఎం. సాయిరామ్, పంచాయతి కార్యదర్శి, కొడవటికల్లు

గ్రామ పంచాయితీ కార్యాలయము, బొబ్బిళ్ళపాడు
టెండరు ప్రకటన
తేదీ : 12-3-2024

ఎన్.టి.ఆర్.జిల్లా, చందర్లపాడు మండలం, **బొబ్బిళ్ళపాడు** గ్రామపంచాయతీ పరిధిలో **2024-2025** సంవత్సరమునకు అనగా **ది.01-04-2024** నుండి **ది. 31-03-2025 వరకు** కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు **15-3-2024న 3.00గంటల వరకు** పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు **సాయంత్రం 4.00గం.లకు** హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు, షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణ - 02	2024-2025	2000/-
2.	వీధి దీపాల నిర్వహణ - 01	2024-2025	2000/-
3.	తాగునీటి సరఫరా - 01	2024-2025	2000/-

సం/- జి. రామమోహనరెడ్డి, సర్పంచ్, బొబ్బిళ్ళపాడు
సం/- ఎం. సాయిరామ్, పంచాయతి కార్యదర్శి, బొబ్బిళ్ళపాడు

గ్రామ పంచాయితీ కార్యాలయము - అల్లూరు
వీరులపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా
టెండరు ప్రకటన తేదీ : 13-3-2024

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, **అల్లూరు గ్రామ పంచాయతీ** పరిధిలో రేటు కాంట్రాక్టు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా-1, వీధి దీపాలు రిపేరు పనులకు-01, పారిశుద్ధ్యం పనులకు-03, మొత్తం ఐదు మంది వ్యక్తుల సేవలు వినియోగించుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ, **ది.14-03-2024న మధ్యాహ్నం గం.2.00ల** నుండి **సాయంత్రం గం.3.00ల వరకు** సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. టెండర్లు ధరావత్తు చెల్లించి తిరుగు రసీదు జత పరచగలరు. టెండర్ల కాలపరిమితి **01.04.2024 టు 31.03.2025 వరకు** అనగా ఒక సంవత్సర కాలానికి మాత్రమే. మిగతా వివరాలు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకోనగలరు.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు
1.	రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపాల రిపేరు పనులు, పారిశుద్ధ్యం నిర్వహణ, వాహన డ్రైవరు (మొత్తం-05)	ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు	5000/-

గమనిక : గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం/- శ్రీమతి బి.రాణి, సర్పంచ్, అల్లూరు
సం/- శ్రీ ఎ.సురేష్ బాబు, కార్యదర్శి, అల్లూరు

గ్రామ పంచాయితీ కార్యాలయము - జుజ్జూరు
వీరులపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా
టెండరు ప్రకటన తేదీ : 13-3-2024

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, **జుజ్జూరు గ్రామ పంచాయతీ** పరిధిలో రేటు కాంట్రాక్టు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా-1, వీధి దీపాలు రిపేరు పనులకు-01, పారిశుద్ధ్యం పనులకు-07, పారిశుద్ధ్య నిర్వహణ వాహన డ్రైవరు-01, మొత్తం పదిమంది వ్యక్తుల సేవలు వినియోగించుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ, **ది.14-03-2024న మధ్యాహ్నం గం.2.00ల** నుండి **సాయంత్రం గం.3.00ల వరకు** సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. టెండర్లు ధరావత్తు చెల్లించి తిరుగు రసీదు జత పరచగలరు. టెండర్ల కాలపరిమితి **01.04.2024 టు 31.03.2025 వరకు** అనగా ఒక సంవత్సర కాలానికి మాత్రమే. మిగతా వివరాలు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకోనగలరు.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు
1.	రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపాల రిపేరు పనులు, పారిశుద్ధ్యం నిర్వహణ, వాహన డ్రైవరు (మొత్తం-10)	ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు	5000/-

గమనిక : గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం/- శ్రీమతి రమావతు కోటి, సర్పంచ్, జుజ్జూరు
సం/- శ్రీ ఎ.సురేష్ బాబు, కార్యదర్శి, జుజ్జూరు